# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచల పట్టణంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తూ వచ్చిన సొమ్ముని బ్యాంకు రుణాల మాఫీ పేరుతో బడా పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నదని పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా మారుతున్నారని రోజువారి కూలి చేసుకునే కార్మికులు వ్యవసాయ కార్మికులు పనులు దొరకక పస్తులు ఉంటునారు కరోనా సమయంలో కూడా లక్షలాది కోట్ల రూపాయలు సంపాదిస్తూ అధాని, అంబానీ,లు ప్రపంచంలోనే కుబేర్లుగా మారుతున్నారని ఈ విధానాలను నిరసిస్తూ ఈనెల 29న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారుశరత్ బాబు ,పి సంతోష్, ఎన్ లీలావతి,పట్టణ కమిటీ సభ్యులు డి లక్ష్మి,యు జ్యోతి, ఎన్ నాగరాజు, ఫిరోజ్, భూపెందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటనకు ఎర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ అనుదీప్



**భద్రాచలం కెరటం న్యూస్**

28వ తేదీ బుధవారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ భద్రాచలం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. రాష్ట్ర పతి సారపాక బిపిఎల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ నుండి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం, వీరభద్ర ఫంక్షన్ హాల్, ఐటీసీ వరకు ఎస్పీ డా వినీత్ తో కలిసి కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేశ ప్రథమ పౌరులు పర్యటన సందర్భంగా ఆంక్షలు అమల్లో ఉన్నాయని అట్టి ఆంక్షలు ప్రజలు తు.చ.తప్పుగా పాటించాలని ఆయన సూచించారు. రాష్ట్రపతి పర్యటనకు 350 మంది అధికారులు 2వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఉదయం 7 గంటల నుండే ఆంక్షలు కొనసాగుతాయని, ప్రజలు రహదారులలోకి రావద్దని రాకపోకలు నిలిచిపోతాయని చెప్పారు. దేశంలో అత్యంత ప్రోటోకాల్ భద్రత ఉన్న రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా విధించిన ఆంక్షలకు ప్రజలు ప్రభుత్వ యంత్రాంగాన్ని సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లు పరిశీలించిన పొదెం



**భద్రాచలం కెరటం న్యూస్**

గౌరవ భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య భద్రాచలం పట్టణ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానమును సందర్శించి రేపు భద్రాచలానికి విచ్చేయుచున్న గౌరవ భారత దేశ రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి గుడిలో చేసిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగింది, ఈ క్రమంలో శాసనసభ్యులు తోపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్ పీసీసీ మెంబర్ బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగల శ్రీనివాస్ రెడ్డి , రసమళ్ళ రాము, సరెళ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా మన ప్రభుత్వం



**ముదిగొండ కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ముదిగొండ మండలం పండ్రెగుపల్లి గ్రామ రైతు ఇటీవల మరణించడంతో వారికి ప్రభుత్వం ద్వారా మంజూరైన రైతు బీమా ఇన్సూరెన్స్ చెక్కు కోసం కృషి చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ 70 సంవత్సరాల స్వతంత్ర భారతంలో రైతు చనిపోతే కనీసం భరోసా కల్పించలేని పరిస్థితి చూసాము అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు చనిపోతే ఐదు లక్షల బీమా ఏర్పాటు చేయడం జరిగింది ఇలాంటి గొప్ప పథకాలను ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి అండగా ఉండాలని అన్నారు.

# సాగునీరు అందిస్తామని రైతులకు హామి ఇస్తున్న..పువ్వాడ



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

ఖమ్మం కలెక్టరేట్ ప్రజ్ఞా హల్ నందు జిల్లా కలెక్టర్ వీపీ.గౌతం అధ్వర్యంలో జరిగిన జిల్లా నీటిపారుదల సలహామండలి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.చివరి ఎకరా వరకు నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ సాగునీరు అందిస్తామని రైతులకు హామి ఇచ్చారు. అందుకు తగు ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు ఉంటే తక్షణమే వాటిని సవరించి నీటి వృధా ను అరికట్టి నీరు అందించాలని అధికారులను అదేశించారు. ఎమ్మెల్సీ తాతా మధు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, ఎమ్మెల్యేలు రాములు నాయక్, సండ్ర వెంకటవీరయ్య, అదనపు కలెక్టర్ మధుసూధన్, ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్త, ఇరిగేషన్ సీఈ శంకర్ నాయక్, నీటి పారుదల, వ్యవసాయం, హార్టికల్చర్, రెవెన్యూ శాఖ అధికారులు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు ఉన్నారు.

